సాక్షి
పెద్దపల్లి
ఆదివారం । 26 । నవంబర్ । 2023



ఓటేసిన పోలీసులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ ఉద్యోగ వికాస కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఐదుగురు పోలీసులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు.



వైభవంగా శనిత్రయోదశి

వేములవాడ : రాజన్న అనుబంధ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం శనిత్రయోదశి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, ప్రత్యేక పూజలు చేశారు.

గరిష్టం/కనిష్టం
32.0 /27.0

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గాలిలో తేమశాతం తగ్గుతుంది. చలిగాలులు వీచే అవకాశం ఉంది.

ప్రజా తెలంగాణ రావాలి



అభివాదం చేస్తున్న రాహుల్ గాంధీ



సభకు హాజరైన ప్రజలు

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- వేములవాడలో రాహుల్‌గాంధీ

వేములవాడ: 1,200 మంది బలిదానాలు చేసుకుంటే వచ్చిన తెలంగాణ.. కల్వకుంట్ల కుటుంబం కబంధహస్తాల్లో బందీ అయ్యిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దొరల తెలంగాణ పోయి.. ప్రజా తెలంగాణ రావాలని ఆయన ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో శనివారం నిర్వహించిన ఎన్నికల బహిరంగసభలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఆరు గ్యారంటీల అమలు బాధ్యత తనదేనని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్య వికాసం పథకాలను పక్కాగా అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల కలలను నాశనం చేసిందని, విద్యార్థుల భవిష్యత్‌ను పక్కన పెట్టిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టో విడుదల చేశామని ఆయన అన్నారు. పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి డబ్బులను బయటకు తీసి ప్రజలకు పంచుతామన్నారు. దేశ సంపదను ప్రధాని మోదీ తన స్నేహితులకు దోచిపెడుతుంటే.. రాష్ట్రంలో కేసీఆర్ ఆయన కుటుంబం కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు.

జనసంద్రమైన వేములవాడ

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ రాకతో వేములవాడ పట్టణం జనసంద్రమైంది. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో బైపాస్‌రోడ్డు జనజాతరలా మారిపోయింది. వేములవాడకు వచ్చే దారులు కాంగ్రెస్ జెండాలతో నిండిపోయాయి.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి



అభివాదం చేస్తున్న నాయకులు

- వేములవాడకు వికాస్ సేవలు అవసరం
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్

వేములవాడ: డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో శనివారం నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో మాట్లాడారు. వేములవాడకు వికాస్‌రావు సేవలు అవసరమని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకుడు సీహెచ్ విద్యాసాగర్‌రావు తనయుడిగా, విద్యావంతుడిగా, వైద్యుడిగా ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేస్తున్న డాక్టర్ వికాస్‌రావును గెలిపించాలని ఆయన కోరారు. వికాస్‌రావును గెలిపిస్తే అయోధ్య రాం మందిరం ప్రారంభోత్సవానికి వేములవాడ వాసులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయిస్తానని ప్రకటించారు. అనంతరం జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు.



బహిరంగ సభకు హాజరైన ప్రజలు

న్యూస్‌రీల్

సైబర్ నేరాలపై అప్రమత్తం

గోదావరిఖనిటౌన్: పెరుగుతున్న సెల్‌ఫోన్ వినియోగంతో సైబర్ నేరాలూ పెరిగుగుతున్నాయని, వీటితో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు న్యాయమూర్తి టి.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక సాక్రెడ్ హార్ట్ పాఠశాలలో సైబర్ నేరాలు, వరకట్న నిషేధంపై శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడ చక్రపాణి, లీగల్ సర్వీసెస్ సభ్యులు శైలజ, శ్రీనివాస్, సోషల్ వర్కర్ శంకర్, న్యాయవాదులు అనురాధ, భూమయ్య, రంగు శ్రీనివాస్, ప్రసన్న, భానుకృష్ణ, లీగల్ వలంటీర్ సుజాత ఉన్నారు.

1950కు ఫిర్యాదుల వెల్లువ

పెద్దపల్లిరూరల్: ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. టోల్ ఫ్రీ 1950 నంబరు ద్వారా ఇప్పటివరకు 1,551 ఫిర్యాదులు అందాయన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా 187 ఫిర్యాదులు అందగా వాటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే చెక్‌పోస్టుల వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.కోటి63లక్షల72వేల360 స్వాధీనం చేసుకోగా.. ఆధారాలు చూపగా రూ.కోటి23లక్షల72వేల360 నగదు విడుదల చేసినట్లు వివరించారు. ఆధారాలు చూపని రూ.40లక్షలు సీజ్ చేసి ఉంచామన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న రాజేశ్‌సింగ్ రాణా, అరుణశ్రీ

జ్యోతినగర్(రామగుండం): మైక్రోఅబ్జర్వర్లు విధి నిర్వహణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేశ్ సింగ్‌రాణా సూచించారు. ఎన్టీపీసీ టీటీఎస్ లోని మిలీనియం హాల్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో తొలుత మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ఆ తర్వాత పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, సాయంత్రం 5 గంటలకు పోలింగ్ కేంద్రం గేట్ మూసివేయాలని ఆదేశించారు. కాగా, ఓ టరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఫారం 12–డి దరఖాస్తు చేసుకున్న పోలీస్, ఎన్నికల ఉద్యోగులు 272 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని ఆర్వో అరుణశ్రీ తెలిపారు.

బాలికపై లైంగికదాడి!

మంథని: స్థానిక ఠాణా పరిధిలో ఇటీవల ఓ బాలికపై లైంగిక దాడి జరిగింది. రాత్రిపూ ఇంటి ఆరుబయట ఆడుకుంటున్న బాలికపై ఆ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు(23) లైంగిక దాడి చేసినట్లు సమాచారం. పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

దుకాణంలో నగదు లభ్యం?

రామగుండం: పట్టణంలో ఓ ప్రముఖ హార్డ్‌వేర్ దకాణంలో శనివారం ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా నగదు లభ్యమైనట్లు సమాచారం. కాగా, ప్రతీరోజు హార్డ్‌వేర్, సిమెంట్ విక్రయాలతో లభించిన నగదు నిల్వచేయగా, అదే సొమ్ము అధికారులకు లభ్యమైనట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో హైదరాబాద్‌లోని హోల్‌సెల్ వ్యాపారులకు నగదును వెంట తీసుకెళ్లి ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో నగదు నిల్వ ఉన్నట్లు తెలిసింది.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ఫెర్టిలైజర్‌సిటీ(రామగుండం): స్థానిక 39వ డివిజన్ ఖాజీపల్లి, శాంతినగర్ పాఠశాలలను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ శనివారం తనిఖీ చేశారు. ఇందులో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఇందులోని వసతీసౌకర్యాలపై ఆరా తీశారు.

ఎట్లా ఉంది? ఏం కావాలి?

‘తమ్మీ మీ ఊళ్లో గాలి ఎటు వీస్తుంది? ఓటర్లు ఏమనుకుంటున్నరు? మనమీద ఎవరైనా నారాజ్‌గా ఉన్నార? ఉంటే చెప్పు. వాళ్లను మనవైపు తిప్పుకోవాలంటే ఏంచేయాలో చెప్పు. వారికి ఏం కావాలో తెలుసుకుని చెప్తే అన్నీసెట్ చేద్దాం. వాళ్ల కుల, యువజన సంఘం లీడర్లను పట్టుకుని నా దగ్గరికి తీస్కురా. వారితో సాయంత్రం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించు. దేనికీ తగ్గొద్దు. కచ్చితంగా మనం గెలవాలె’ అని ప్రధాన పార్టీల నేతలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తాయిలాలతో ఎర వేస్తున్నారు.

ఒక్కో పోలింగ్ కేంద్రంలో 800 నుంచి 1,000మంది వరకు ఓటర్లు ఉంటారు. 800 మంది ఉంటే అందులో 350మందిని తమవైపు తిప్పుకుంటే గెలుపొందవచ్చు. ఇప్పటికే నియమించిన బూత్ కమిటీలను యాక్టివ్ చేసిన నేత.. వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు ఎందరు? తమ పార్టీ వారు ఎవరు? పక్క పార్టీ వారికి ఓట్లు వేసేవారు ఎవరు? తటస్థ ఓటర్లు ఎవరు? అనే వివరాలు సేకరిస్తున్నారు. అందులోంచి ఎంపిక చేసుకున్న 350మందికి పోలింగ్ ముందు రోజు ‘నోటు’ చేరేలా పకడ్బందీ ప్రణాళిక రచిస్తున్నారు. 60మంది ఓటర్లకు ఓ ఇన్‌చార్జిని నియమించి, రోజూ వారిని కలిసి తమ పార్టీకే ఓటు వేయాలని అభ్యర్థించేలా ప్రచారం చేస్తున్నారు. ఇలా ప్రచారం చేసే బూత్‌స్థాయి నాయకులకు ధావత్ కింద రూ.5వేలు ముట్టజెబుతున్నారు.

- పోలింగ్ సమీపిస్తుండడంతో మారిన ప్రచార వ్యూహం
- చేరికలు తగ్గించి ఓటరును ప్రసన్నం చేసుకునేందుకే ప్రయారిటీ
- ఓటరు జాబితా ఆధారంగా లెక్కలు తీస్తూ ముందుకు
- పోల్ మేనేజ్‌మెంట్‌పై ఫోకస్ చేస్తున్న అభ్యర్థులు



సాక్షి, పెద్దపల్లి: ఆత్మీయ సమ్మేళనాలు, ఇంటింటా ప్రచారాలు, భారీ బహిరంగ సభలతో ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. నిన్నామొన్నటి దాకా చేరికలకు ప్రాధాన్యం ఇచ్చిన నేతలు, అభ్యర్థులు.. ప్రచారానికి మూడు రోజుల గడువే ఉండడంతో పోలింగ్ కేంద్రాల వారీగా లెక్కలు తీస్తూ గుంపగుత్తగా ఓట్లు రాబట్టేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పట్టు సాధించేందుకు అనుచరులతో కలిసి వ్యూహాలు అమలు చేస్తున్నారు.

వివిధ వర్గాలతో ఆత్మీయ సమావేశాలు

ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే బూత్‌స్థాయిలో మద్యం ఏరులై పారుతోంది. వివిధ కుల, యువజన సంఘాలు, ఆర్‌ఎంపీలు, లారీ అసోసియేషన్‌లు, ఆటో డ్రైవర్లు, పింఛన్‌దారులు, కార్మికులు.. ఇలా ప్రతీసంఘాన్ని ప్రసన్నం చేసుకునేలా కీలక నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఆయా వర్గాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోరుకున్న వారికి ప్రత్యేక పార్టీలు ఇస్తూ పోలింగ్ గడువు నాటికి అంతా చక్కబెట్టుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

సభలు, ర్యాలీలు, ప్రచారం ఎలా కొనసాగినా.. ప్రచార సమయం ముగిసిన తర్వాత పోల్ మేనేజ్‌మెంట్ ఎన్నికల్లో విజయానికి కీలకం. ఉమ్మడి జిల్లాలో గత ఎన్నికల్లో కొందరు నేతలు ప్రచారం ఎలా నిర్వహించినా.. పోల్ మేనేజ్‌మెంట్ పక్కాగా అమలుచేసి విజయం సాధించారు. మరికొందరు ప్రచారం హోరెత్తించి పోల్ మేనేజ్‌మెంట్‌లో విఫలమై ఓడిన సందర్భాలూ ఉన్నాయి. గత అనుభవాలతో అన్నిపార్టీల నేతలు ఓటరుకు తాయిలాలు నేరుగా అందించటంతోపాటు, పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓటు వేయించే దాకా పక్కా ప్రణాళికతో అప్రమత్తంగా ఉంటున్నారు. ఇవన్నీ సాఫీగా సాగేలా కమిటీలు నియమించి, నమ్మకమైన నేతలు, బంధువులకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు

- ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

రామగిరి(మంథని): అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ ఆదేశించారు. శనివారం స్థానిక జేఎన్టీయూలో కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. మంథని, పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు సీఎస్ శ్రీధరతో కలిసి ముజమ్మిల్ ఖాన్ శిక్షణ తరగతులు పరిశీలించారు. డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్లు లెక్కిస్తారని ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బంది నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతీ నియోజకవర్గానికి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రతీ రౌండ్ ముగిసిన తర్వాత ఆ రౌండ్‌లో ప్రతీఅభ్యర్థికి వచ్చిన ఓట్ల వివరాలను రిటర్నింగ్ అధికారులకు అందించాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్లు ఓపెన్‌కాని పక్షంలో రిటర్నింగ్ అధికారికి వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, రామగుండం, మంథని, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారులు అరుణశ్రీ, హనుమానాయక్, మధుసూదన్, టి.రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముజమ్మిల్ ఖాన్

బీఆర్‌ఎస్‌తోనే రామగుండం అభివృద్ధి

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని: రామగుండం పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందేలా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ కోరారు. శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతన పరిశ్రమల స్థాపనతోపాటు స్థానిక సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా చేస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. గోదావరినది వద్ద కరకట్ట నిర్మాణం, ఎస్టీపీలు ఏర్పాటు, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై నా సానుకూలంగా స్పందించారన్నారు. ఎన్నికల తర్వాత మంత్రి కేటీఆర్‌తో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వాటిని నమ్మవద్దని కోరారు. నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో నాయకులు ధర్మాజీ లక్ష్మణ్, నర్సింగ్, విజయ్, రమేశ్, నారాయణ, గణేశ్, సదానందం, రజనీకుమార్ ఉన్నారు.

కూతురు ప్రచారం ..

తండ్రి కోసం కూతురు కోరుకంటి ఉజ్వల 36వ డివిజన్‌లో ప్రచారం చేశారు. కారుగుర్తుకు ఓటు వేసి చందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రాజమణి, జ్యోతి, లక్ష్మి, పద్మ, వాణి ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి..

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. స్థానిక 25, 46 డివిజన్లలో పాదయాత్ర ద్వారా ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఏనాడూ మడమ తిప్పలేదన్నారు. 55ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు, ఆత్మహత్యలతో ప్రజాజీవనం అస్తవ్యస్తమైందన్నారు. సీఎం కేసీఆర్ ప్రతీ సమస్య పరిష్కారానికి సంక్షేమ పథకం జోడించి అమలు చేశారని తెలిపారు. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, బీసీబంధు లాంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నగునూరి సుమలత – రాజు, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, అడ్డాల రామస్వామి, నూతి తిరుపతి, భిక్షపతి, జిమ్మిబాబు, చిప్ప రాజేశ్, ఆడెపు రాజేశం, దేవి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చందర్



తండ్రి తరఫున కూతురు ఉజ్వల ప్రచారం

బీఆర్‌ఎస్ నేతల ప్రచారం

రామగుండం: ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తరఫున ఆ పార్టీ ప్రతినిధులు, వ్యాపారులు పట్టణంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, ఉప్పరి లక్ష్మణ్, ఇసంపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రాజధాని .. ప్రగతి లేమి

- ప్రజల మేనిఫెస్టోపై దృష్టి సారించండి
- నియోజకవర్గ అభివృద్ధి అత్యంత అవసరం
- ‘సాక్షి’తో మనోభావాలు పంచుకున్న ఓటర్లు

సాక్షి పీపుల్స్ ఎజెండా

కోల్‌సిటీ(రామగుండం): రాష్ట్రానికి రామగుండం పారిశ్రామిక రాజధానిలాంటిది. ఇక్కడు ఉన్న భారీ పరిశ్రమలు మరెక్కడా లేవు. అలాంటి ఈ ప్రాంతంలో అభివృద్ధి ఆశించినస్థాయిలో జరగడం లేదు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం కరువైంది. ఉపాధి లేక స్థానికులు వలస వెళ్తున్నారు. అందుకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న వారి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజల నుంచి అనేక డిమాండ్లు వస్తున్నాయి. అందులో కొందరు ఓటర్ల తమ మనోభావాలను ‘సాక్షి’తో ఇలా పంచుకున్నారు.

ఇది ప్రజల మేనిఫెస్టో..

- పారిశ్రామికాభివృద్ధి రాష్ట్ర రాజధానిలోనే కాకుండా రామగుండం వంటి నగరాలకు విస్తరించాలి. ఇందుకోసం పారిశ్రామికవేత్తలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి.



గోదావరిఖని పట్టణం

- పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల మధ్య ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి వనరులన్నీ ఉన్నాయి. కేవలం స్థలం, రహదారులు, నిరంతర విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులు కల్పించాలి.
- రామగుండం బీ– పవర్‌హౌ నుంచి భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా గోదావరి వంతెన వరకు బైపాస్ నిర్మించాలి.
- రామగుండం నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలి.
- ఇండస్ట్రియల్‌ల్ టూరిజం అభివృద్ధి చేయాలి. ఇందు కోసం సింగరేణి అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్, ఎన్టీపీసీ పవర్ ప్లాంట్, ఆర్‌ఎఫ్‌సీఎల్ సందర్శనకు ఉచిత అనుమతి, టూరిస్ట్ బస్, గైడ్ సదుపాయం కల్పించాలి.
- బస చేయడానికి హరిత హోటల్ నిర్మించాలి.
- విశ్రాంతి కోసం గోదావరి నదీ తీరం వెంట ట్యాంక్ బండ్ నిర్మించాలి, సిద్దిపేట కోమటిచెరువు తరహాలో రివర్ ఫ్రంట్ అభివృద్ధి, వాటర్ గేమ్స్ ఏర్పాటు చేయాలి.
- నగరంలో ఆహ్లాదకరమైన పబ్లిక్ పార్క్ అందుబాటులోకి తేవాలి.
- రహదారులపై అవసరమైన చోట్ల ఫుట్‌ఓవర్ వంతెనలు నిర్మించాలి.
- ఆటోనగర్ ఏర్పాటు చేసి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలి.
- నియోజకవర్గ పరిధిలోని రైతులకు మేలు కలిగించేలా కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాలి.
- కళాప్రదర్శనల కోసం నగరంలో అంబేడ్కర్ కళానిలయం ఏర్పాటు చేయాలి.
- ప్రతీఇంటికి 24 గంటలపాటు తాగునీటి సరఫరా చేయాలి.
- డంపింగ్ యార్డ్‌కు శాశ్వతంగా స్థలం కేటాయించాలి. చెత్తను రీ సైక్లింగ్ చేయాలి. దాని ఆధారంగా పవర్ ప్లాంట్ నిర్మించాలి.
- వ్యాపార కూడళ్లల్లో మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారులు విస్తరించాలి.
- స్థానిక పరిశ్రమలకు అవసరమయ్యే వనరుల దిగుమతికి ప్రత్యామ్నాయంగా స్థానికంగానే తయారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలి. స్థానికులకు ఉపాధి కల్పించాలి.
- మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇన్‌డోర్, ఔట్ డోర్ స్టేడియం, స్విమ్మింగ్‌పూల్ నిర్మించాలి.
- శ్మశానవాటికలో ఎలక్ట్రికల్ క్రిమటేరియా ఏర్పాటు చేయాలి.
- మైనింగ్ యూనివర్సిటీ, రీజినల్/సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి.
- మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ, యూనిట్లు కల్పించాలి.
- మురికివాడల్లోనే సొంత స్థలంలో పక్కా ఇళ్లు నిర్మించాలి. అక్కడే బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

పారిశ్రామికాభివృద్ధి అవసరం



రామగుండంలో పారిశ్రామికాభివృద్ధి విస్తరించేలా ప్రోత్సహించాలి. భారీ పరిశ్రమలకు అవసరమయ్యే నట్లు, బోల్టు వంటివి ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోకుండా, వాటిని స్థానికంగా తయారు చేసేలా ప్రోత్సహించాలి. కనీసం 50 శాతం స్థానికంగా తయారు చేసిన వాటినే కొనుగోలు చేయాలని సంస్థలకు షరతు విధించాలి.

– కె.ఖ్యాతి, బీటెక్, గోదావరిఖని

పర్యాటక కేంద్రంగా గుర్తించాలి



రామగుండాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించాలి. రామునిగుండాలు, జనగామ ఆలయం, బుగ్గ రామస్వామి ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. బస చేయడానికి హరిత హోటల్ నిర్మించాలి. రిలాక్స్ కావడానికి గోదావరి నదీ తీరం వెంట ట్యాంక్ బండ్ నిర్మించాలి. రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ చేయాలి. వాటర్ గేమ్స్ ఏర్పాటు చేయాలి.

– బుద్దె గోవర్ధన్, వ్యాపారి, గోదావరిఖని

ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలి



మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలో ఇన్‌డోర్, ఔట్ డోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మించాలి. మైనింగ్ యూనివర్సిటీ, రీజినల్, సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలి. నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు, అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలి. బి.పవర్‌హౌస్ నుంచి భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశించకుండా గోదావరి బ్రిడ్జి వరకు బైపాస్ రోడ్డు నిర్మించాలి. ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి.

– రాజేశ్, మొబైల్ గూడ్స్, గోదావరిఖని

తొమ్మిదేళ్లలో అనేక పనులు చేశాం

- కాంగ్రెస్‌కు ఓట్లు, సీట్లే కావాలి
- జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధు


మచ్చుపేటలో ప్రచారం చేస్తున్న పుట్ట మధు


ఖానాపూర్‌లో మాట్లాడుతున్న మధు

మంథని: సాయం చేసిన తనను చెడ్డోనిగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నారని జెడ్పీ చైర్మన్, మంథని బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మంథని మండలంలోని ఖానాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాడు ఎమ్మెల్యేగా, ఇప్పుడు జెడ్పీ చైర్మన్‌గా ఖానాపూర్‌ను అభివృద్ధి చేశానన్నారు. మంథని నుంచి ఎల్‌మడుగు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలనే ఆలోచనతో ఇప్పటికే బండ్ల మడుగు దాకా రోడ్డు వేశామని తెలిపారు. నల్లవాగుపై కల్వర్టు నిర్మించి, రైతుల కష్టాలు తీర్చామని పేర్కొన్నారు. తన సేవా కార్యక్రమాలు, చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తుంటే కాంగ్రెసోళ్లు మాత్రం వంద అబాండాలు వేస్తున్నారని వాపోయారు. కాంగ్రెస్ అభ్యర్థి మాజీ నక్సలైట్లను, రౌడీలను, స్మగ్లర్లను పార్టీలో చేర్చుకొని, తన అడ్డు తొలగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అనేక పనులు చేశామని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓట్లు, సీట్లు మాత్రమే కావాలని విమర్శించారు. అనంతరం ఎక్లాస్‌పూర్ వెళ్లిన ఆయనకు మంథని జెడ్పీటీసీ సభ్యురాలు తగరం సుమలత శంకర్‌లాల్ భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందించి, సన్మానించారు. ఆయనను గెలిపించాలని కోరారు.

మున్నూరుకాపుల మద్దతు మధుకే..

మంథని నుంచి ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధు విజయం సాధిస్తారని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్ అన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్నూరు కాపుల మద్దతు మధుకేనని తెలిపారు. సంఘం ఉపాధ్యక్షులు అనిల్, రమేశ్‌కుమార్, సెక్రటరీ సురేష్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

మధును గెలిపించాలి

అసెంబ్లీలో బడుగుల గొంతు వినిపించాలంటే బహుజన బిడ్డ పుట్ట మధును గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ విక్రమ్ గౌడ్ కోరారు. మంథని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. బీసీల ఆత్మగౌరవం కాపాడటం కోసం మధు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. బహుజన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కే యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, నాయకులున్నారు.

గెలిపించండి.. సేవకుడిలా పనిచేస్తా

ముత్తారం: మంథని ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తానని జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శనివారం ముత్తారం మండలంలోని మచ్చుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాను ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రౌడీలు, గుండాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, ఎన్నికల్లో గెలవాలని చూస్తోందని ఆరోపించారు. ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్, జెడ్పీటీసీ స్వర్ణలత అశోక్, సర్పంచ్‌ల ఫోరం మండల కన్వీనర్ కుమార్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.

'నాయకుల కొనుగోలుకు ప్రయత్నాలు'

రామగిరి: ఎన్నికలు రాగానే కాంగ్రెస్ వాళ్లు నోట్ల సంచులతో వచ్చి, నాయకుల కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తున్నారని మంథని బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు ఆరోపించారు. శనివారం సెంటినరీకాలనీలోని ఓ గార్డెన్‌లో టీబీజీకేఎస్ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి కమాన్‌పూర్ జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరమణా రెడ్డి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై ఎన్నో ఆరోపణలు చేసి, మళ్లీ ఆయన పంచనే చేరడంలో ఆంతర్యమేమిటో చెప్పాలన్నారు. ప్రతీ ఒక్కరు తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, నాయకులున్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని బీఆర్‌ఎస్ అభ్యర్థి మధు కోరారు. శనివారం కల్వచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2018లో వెన్నుపోటు పొడిచిన గ్రామ సర్పంచ్ భర్త స్వలాభం కోసం మళ్లీ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పంచన చేరాడన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు జాపతి శేఖర్, వైస్ ఎంపీపీ శ్రీదేవి, నాయకులున్నారు.

గత ఎన్నికల్లో అసత్యపు ఆరోపణలు

మహాముత్తారం: వచ్చే ఎన్నికల్లో ఆదరిస్తే ఐదేండ్లు సేవకుడిలా పని చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శనివారం మహాముత్తారం మండలకేంద్రంతోపాటు మహబూబ్‌పల్లిలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌వాళ్లు గత ఎన్నికల్లో అనేక అసత్యపు ఆరోపణలు చేసి, తనను ప్రజలకు దూరం చేశారని అన్నారు. ఇప్పుడూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజు, పీఏసీఎస్ చైర్మన్ శాంత కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షుడు రాము, ఎంపీటీసీ సభ్యుడు నర్సింహారెడ్డి, నాయకులున్నారు.

కాంగ్రెస్ ఆరోపణలు నమ్మొద్దు

కమాన్‌పూర్: తనపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను నమ్మొద్దని పుట్ట మధు కోరారు. శనివారం కమాన్‌పూర్ ఎక్స్‌రోడ్డు, రాజాపూర్, కిష్టంపల్లె, కమాన్‌పూర్‌లో ప్రచారం నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందినవారు బీఆర్‌ఎస్‌లో చేరారు.

సింగరేణి ప్రైవేటీకరణకు కుట్రలు

- మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు


రామగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

రామగిరి: సింగరేణి ప్రైవేటీకరణ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను మోసం చేశాయని, వారి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం రాత్రి రామగిరిలో సీపీఐ–ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. కమ్యూనిస్టుల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు కేసీఆర్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఏఐటీయూసీ నాయకులు వైవీ.రావు, జూపాక రాంచందర్, ఎంఆర్‌సీ రెడ్డి, డీటీ రావు, గంగాధర్, కాంగ్రెస్ నాయకులు తోట్ల తిరుపతి యాదవ్, తోట చంద్రయ్య, ఆరెల్లి దేవక్క తదితరులున్నారు.

ఎన్‌ఎస్‌యూఐ బ్లాక్ అధ్యక్షుడిగా సందీప్‌గౌడ్

మంథని: మంథని అసెంబ్లీ నియోజకవర్గ(బీ) బ్లాక్ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడిగా కెక్కర్ల సందీప్‌గౌడ్ నియమితులయ్యారు. శనివారం మంథనిలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతులమీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు.

ప్రజాసంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను మోసం చేసిందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్ అన్నారు. ప్రజాసంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివారం మంథని, కాటారం మండలాలకు అంబేడ్కర్ మనవడు యశ్వంత్ వస్తున్నారని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, నాయకులు పర్స శ్రీనివాస్, బూడిద శంకర్, మంథని రాకేశ్, కండె పోచం తదితరులున్నారు.

శ్రీధర్‌బాబు మద్దతుగా ప్రచారం

పాలకుర్తి: మండలంలోని కన్నాల, బోడగుట్టపల్లి గ్రామాల్లో మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మద్దతుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జీడీనగర్ సర్పంచ్ సూర సమ్మయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అరుకాల సతీశ్, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోంది..

మహాముత్తారం: తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోందని కాంగ్రెస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు ఆరోపించారు. ములుగుపల్లిలో శనివారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యతో కలిసి మాట్లాడారు. మంథనిలో ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులు చేస్తూ నడిరోడ్డుమీద కిరాతకంగా హతమార్చుతున్నారని ఆరోపించారు. పార్టీ ఎలక్షన్ క్యాంపెయిన్ జాయింట్ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ సుభద్ర, జెడ్పీటీసీ సభ్యురాలు శారద తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

కాటారం: చింతకాని ఎంపీటీసీ సభ్యురాలు ఉడుముల విజయారెడ్డి శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆమెకు కండువా కప్పారు. ఎంపీపీ సమ్మయ్య, మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ ఫిరోజ్‌ఖాన్, నాయకులున్నారు.

కేసీఆర్ దుష్ప్రచారాలను నమ్మొద్దు

కాంగ్రెస్ పార్టీపై కేసీఆర్ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కర్ణాటక వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండూరావ్ అన్నారు. ధన్వాడలో శనివారం ఆయన మాట్లాడారు. కర్ణాటకలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలు పక్కాగా అమలు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారంటీ స్కీంలను పక్కాగా అమలు చేస్తామని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. గంగారంలో శనివారం ప్రచారం నిర్వహించారు. కాటారానికి చెందిన గడ్డం చంద్రయ్య, ఓలపు రాజబాబు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

శ్రీధర్‌బాబును భారీ మెజారిటీతో గెలిపించాలి

కాళేశ్వరం: మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు కోరారు. శనివారం కాళేశ్వరం, మెట్‌పల్లి, బీరాసాగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ శోభ, ఎంపీటీసీ సభ్యురాలు మమత, జెడ్పీటీసీ సభ్యురాలు అరుణ తదితరులున్నారు.


మాట్లాడుతున్న కర్ణాటక మంత్రి దినేష్ గుండూరావు

Format C-1

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)
Name and address of candidate : CHINTHAKUNTA VIJAYARAMANA RAO
Name of political party : INDIAN NATIONAL CONGRESS
(Independent candidates should write "Independent" here)
Name of Election: LEGISLATIVE ASSEMBLY
*Name of Constituency : PEDDAPALLE-25
I CHINTHAKUNTA VIJAYARAMANA RAO S/o GOVINDA RAO (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No	Name of Court	Case No. and dated	status of case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1.	JMFC, Peddapalli	CC No. 627/2018 Date:24.09.2018	UNDER TRIAL	143,147,341 r/w 149 of IPC Wrongful restrain of a person by causing mischief
2.	JMFC, Sultanabad	CC.No. 257/2016 Date:27.09.2016	UNDER TRIAL	147,452,427,353 r/w149 of IPC Obstructing the public servants in discharging his duties by tress passing and causing assaulting
3.	JMFC, Sultanabad	CC.No. 256/2016 Date:27/9/2016	UNDER TRIAL	147,341,427 r/w 149 of IPC Wrongful restrain of a person by causing mischief
4.	PCR Court Karimnagar	CC.No. 349/2017 Date:22.5.2014	UNDER TRIAL	188 of IPC Violation of promulgation of orders given by public servants
5.	JFMC, Dharmabad, Nanded Maharashtra	CC.No. 27/2013 Date:16.03.2013	UNDER TRIAL	353,332,324,336,337,323,504,506, 109, 34 of IPC Obstructing the public servants in discharging his duties by causing hurt and also abused and abetting others to do the same
6.	PCR Court Karimnagar,	C.C.No. 767/2017 Date:23.11.2018	UNDER TRIAL	188 r/w. 34 of IPC Violation of Election Code
7.	PCR Court Karimnagar	C.C.No. 153/2019 Date: 22.08.2019	UNDER TRIAL	188, 286 r/w. 34 of IPC Violation of Election Code
8.	JFMC, Peddapalli	FIR No. 296/2019 Date:06.06.2019	UNDER INVESTIGATION	120B, 406, 420, 506 r/w 34 IPC, 156(3) Cr.P.C. Cheating & Criminal Conspiracy
9.	JFMC, Peddapalli	CC No. 578/2020 Date:01.09.2020	UNDER TRIAL	147, 341 r/w. 149 IPC Violation of traffic rule by conducting rastha roko at Peddapalli
10.	JFMC, Peddapalli	CC No. 572/2020 Date:01.09.2020	UNDER TRIAL	147, 341,353,435 r/w. 149 IPC Violation of traffic rule by conducting rastha roko

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	JFCM, Railways, Kazipet 349 /2014, 29.06.2018	Convicted for the offence U/ sec 147, 174(a), 146, and 174(c) of Railway Act and sentenced to pay a fine of Rs.3,000/-	Rs. 3,000/-
2.	Special Session Judge, Hyderabad 23 / 2018, 07.04.2021	Sentenced to Pay fine of Rs. 600/- for rail roko	Rs. 6,00/-

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **CHINTHAKUNTA VIJAYARAMANA RAO,** INDIAN NATIONAL CONGRESS CANDIDATE, PEDDAPALLE-25

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే, పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి


గర్రెపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్ రూరల్: కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పెద్దపల్లి అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్ మండలంలోని అల్లీపూర్, రేగడిమద్దికుంట, గర్రెపల్లి, సాంబయ్యపల్లి, గొల్లపల్లి, నారాయణరావుపల్లి గ్రామాల్లో శనివారం రోడ్ షో నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. సర్పంచ్‌లు సుజాత, వసంత, సింగిల్‌విండోల చైర్మన్లు సందీప్ రావు, మహిపాల్‌రెడ్డి, నాయకులున్నారు.

'దాసరి'ని గెలిపించాలి

ఎలిగేడు: పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. ఎలిగేడు, సుల్తాన్‌పూర్, ధూళికట్ట, ముప్పిరితోట తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ స్రవంతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ధూళికట్ట గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు కొండ తిరుపతియాదవ్, ఉపాధ్యక్షుడు మారం లక్ష్మణ్, పలువురు సభ్యులు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

జూలపల్లి: బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ కోరారు. జూలపల్లిలో ప్రచారం చేశారు.

మళ్లీ అవకాశమివ్వండి

పెద్దపల్లిరూరల్: వచ్చే ఎన్నికల్లో మళ్లీ అవకాశమివ్వాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. నిట్టూరు పంచాయతీ కో–ఆప్షన్ సభ్యుడు కల్లెపు సంపత్‌రావు బీఆర్‌ఎస్‌లో చేరగా కండువా కప్పి, ఆహ్వానించారు. రాఘవాపూర్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌కే ఓటు వేయాలని కోరా రు.


జూలపల్లి: ప్రచారం చేస్తున్న గ్రంథాలయ చైర్మన్

రామస్వామి, శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రజలకు మేలు చేసే పార్టీ బీఆర్‌ఎస్

కాల్వశ్రీరాంపూర్: ప్రజలకు మేలు చేసే పార్టీ బీఆర్‌ఎస్ అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. మల్యాలకు చెందిన శ్రీకృష్ణ యూత్ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరగా కండువాలు కప్పారు. అధ్యక్షుడు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు మహేశ్, నాయకులున్నారు.

పేదల అభివృద్ధికే ఆరు గ్యారంటీలు

- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పెద్దపల్లి అభ్యర్థి విజయరమణారావు


మాట్లాడుతున్న మహారాష్ట్ర ఎమ్మెల్సీ సాహెబ్

జూలపల్లి: పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం సాయంత్రం జూలపలి, వెంకట్రావుపల్లె, పెద్దాపూర్, నాగులపల్లె, కోనరావుపేట, కుమ్మరికుంటల్లో రోడ్ షో నిర్వహించారు. పేదలను నిర్లక్ష్యం చేసిన బీఆర్‌ఎస్‌ను ఇంటికి పంపించాలన్నారు. విజయరమణారావు సతీమణి పావని, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, ధూళికట్ట పీఏసీఎస్ చైర్మన్ వేణుగోపాల్‌రావు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఓదెల: కొలనూర్‌కు చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు దొడ్డె శంకర్, సీనియర్ నాయకుడు పాకాల కరుణాకర్‌రెడ్డి, కళాకారుడు సామ మోహన్‌కుమార్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. విజయరమణారావు కండువాలు కప్పారు.

'చింతకుంట' గెలుపు ఖాయం

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే, దివంగత గీట్ల ముకుందరెడ్డి తనయుడు రాజేందర్‌రెడ్డి అన్నారు. ఓదెలలో కాంగ్రెస్ మేనిఫెస్టోను ఇంటింటా వివరించారు. ఎంపీటీసీ సభ్యుడు చిన్నస్వామి, మాజీ ఉపసర్పంచ్ వీరన్న, నాయకులు మల్లారెడ్డి, ఎర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ముస్లింల సంక్షేమం

సుల్తానాబాద్: కాంగ్రెస్ పార్టీతోనే ముస్లింల సంక్షేమం సాధ్యమని మహారాష్ట్ర ఎమ్మెల్సీ మీర్జా సాహెబ్ అన్నారు. శనివారం మంథనికి వెళ్తూ సుల్తానాబాద్‌లో ఆగారు. అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, కౌన్సిలర్ రఫిక్, నాయకులు పాల్గొన్నారు.

విజయరమణారావును గెలిపించాలి

ఎలిగేడు: కాంగ్రెస్ నాయకులు ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు కావేరి, సింధూజ, వెంకటేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ది అవినీతి పాలన

పెద్దపల్లిరూరల్: బీఆర్‌ఎస్ అవినీతి పాలనను అంతమొందించి, కాంగ్రెస్‌కు అవకాశమివ్వాలని ఆ పార్టీ నాయకులు కోరారు. పెద్దపల్లి పట్టణంలోని సుభాష్‌నగర్, శాంతినగర్, చీకురాయిరోడ్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ సుభాష్‌రావు, నాయకులున్నారు.

యునైటెడ్ ముస్లిం ఫోరం మద్దతు

కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు యునైటెడ్ ముస్లిం ఫోరం ప్రతినిధి సయ్యద్ అలీమ్ ఇర్షాద్ ప్రకటించారు. శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.


కాంగ్రెస్‌లో చేరినవారితో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు